**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 23 ఫిబ్రవరి, 2021.**

**రేషన్ పంపిణీ ఇంటింటికి అందిస్తానన్న వాగ్దానాన్ని అమలు జరపాలి**
**- సిపిఐ (ఎం ) రాష్ట్ర కమిటీ డిమాండ్**

ఈరోజు, రేపు విజయవాడలో జరిగే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలు (మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రం)లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ దడాల సుబ్బారావు అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. సమావేశంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ బి.వి.రాఘవులు గారు పాల్గొన్నారు. సమావేశం ఈ దిగువ తీర్మానాన్ని ఆమోదించింది.

ఇంటింటికి రేషన్ అందిస్తామని, నాణ్యమైన బియ్యం ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం తీవ్ర గందరగోళానికి దారి తీసింది. 20 రోజులు గడిచినా ఇప్పటికీ 50 శాతం కూడా రేషన్ పంపిణీ జరగలేదు. గిరిజన ప్రాంతాల్లో రేషన్ పంపిణీ దాదాపు స్తంబించింది.

ఇంటింటికి రేషన్ కాకుండా రోడ్లపై వాహనాలు వుంచి నడిరోడ్డుపై నిలబెట్టి రేషన్ అందించే పద్ధతి అమలులో ఉంది. పనులు మానుకొని రేషన్ కోసం రోజుల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. దీనితో ప్రజలు తీవ్రమైన అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.

రేషన్ ఇంటింటికి అందిస్తామన్న ప్రభుత్వ వాగ్దానాన్ని అమలు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

= = = =